


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 28 | జనవరి | 2026 | పేజీలు: 08






## నా చిరకాల స్వప్నం

# బొట్టుగూడ బడి

### పేదల బడికి ప్రతీక్ ఫౌండేషన్ చేయూత





**రూ. 8 కోట్లతో అత్యాధునిక వసతులతో బడి**

**ఇక్కడ చదువు ప్రపంచంతోనే పోటీ**

**చదువుతోనే ఉజ్వల భవిత**

**కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్‌చే ఆసరా**

**నేనే విద్యా శాఖ మంత్రినైతే కార్పొరేట్ బడుల మూత**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** "బొట్టుగూడ పాఠశాల నిర్మాణం నా చిరకాల కోరిక. పేదవాడు చదువుకోవాలి. చదువుతోనే అభివృద్ధి సాధ్యము" రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోమటిరెడ్డి. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 కోట్ల రూపాయల వ్యయంతో నల్గొండ ..మిగతా 2లో

---

## రూ.100 కోట్లతో

# దివ్యాంగులకు ఆసరా

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**దివ్యాంగులకు అండగా ఉంటాం**

**మధిర నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులకు రెట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల ..మిగతా 2లో

---



## సంస్కృతిని చాటిన

# మైకేల్ యార్క్

**గిరిజనుల జీవనశైలి, ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి మైకేల్ యార్క్**

**గిన్నెదారిలో మైకేల్ యార్క్ జయంతి వేడుకలు**

**జిల్లా కలెక్టర్ కె. హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** గిరిజనుల జీవనశైలి, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి మైకేల్ యార్క్ అని కలెక్టర్ కె. హరిత అన్నారు తిర్యాణి మండలంలోని గిన్నెదారి గ్రామంలో మైకేల్ యార్క్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ గ్రామోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరిత ,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, భద్రాచలం మాజీ ..మిగతా 2లో

---

## అమ్మల

# దీవెనలు కోరా

**వనదేవతలకు మొక్కులు**

**అంతా సుభిక్షంగా ఉండాలి**

**మేడారంలో ఎమ్మెల్యే శంకర్ పూజలు**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** మేడారం సమ్మక్క సారలమ్మలను (వన దేవతలు) షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి షాద్నగర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ..మిగతా 2లో

# రూ.100 కోట్లతో దివ్యాంగులకు ఆసరా

మొదటి పేజీ తరువాయి...

కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక ప్రణాళిక ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. దురదృష్ట వశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు. అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఇర్రిగేషన్ ఎస్ఇ వాసంతి విద్యుత్ ఎస్ఇ శ్రీనివాసచారి ఆర్ అండ్ ఎస్ఇ యాకుబ్ జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు వ్యవసాయ శాఖ ఏడి విజయ చందర్ మధిర తహసీల్దార్ రాంబాబు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతిని చాటిన మైకేల్ యార్క్

మొదటి పేజీ తరువాయి...

ఎంపీ చందా లింగయ్య దొర, ఆదివాసి సంఘాల నాయకులు, జిల్లా సార్ మేడి  సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైకేల్ యార్క్ చిత్రపటానికి ఆదివాసి సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం మైకేల్ యార్క్ జ్ఞాపకార్థంగా  నిర్మించిన లైబ్రరీ భవనం, స్టడీ సర్కిల్ రూమును కలెక్టర్ కె. హరిత ప్రారంభించారు. లైబ్రరీలో అందుబాటులో ఉన్న మైకేల్ యార్క్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను పరిశీలించారు. అనంతరం రైతు వేదికలో  ఏర్పాటు చేసిన కార్యక్రమనీలో కలెక్టర్ గోండి భాషలో  ఆదివాసీలను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గిరిజనుల జీవనశైలి, ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, భారత ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించిన గొప్ప పర్యావరణవేత్త మైకేల్  యార్క్ అని అన్నారు. గిన్నెదరి కేంద్రంగా పరిసర ప్రాంతాల్లో గిరిజనులతో మమేకమై, వారి ఆహార అలవాట్లు, జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలపై విస్తృత పరిశోధనలు నిర్వహించి, గిరిజనుల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహనీయుడిగా మైకేల్ యార్క్‌ను కలెక్టర్ కొనియాడారు. ఆయన సేవలు, సూచనలు నేటికీ ఆదివాసి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. మైకేల్ యార్క్ ఆశయాలు, స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలని కలెక్టర్ అన్నారు . ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. హరితను ఆదివాసి మహిళలు శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో గిన్నెదారి గ్రామ సర్పంచ్ వెడుమ నరేష్, ఆదివాసి నాయకులు సిడాం అర్జున్, జిల్లా సార్ మేడి కుర్సింగ  మోతీరాం గిన్నెదారి సార్‌మేడి  మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మడావి గుణవంతరావు, నాయకులు నరసింగరావు, గిన్నెదారి ఎక్స్ ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఆదివాసి నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నా చిరకాల స్వప్నం బొట్టుగూడ బడి





మొదటి పేజీ తరువాయి...

జిల్లా కేంద్రంలో   నిర్మించిన బొట్టుగూడ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎలాంటి వసతులు లేకుండా నిర్వహిస్తున్న బొట్టు గూడ పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టి, అధునాతన హంగులు కల్పించాలన్నది తన చిరకాల కోరిక అని అన్నారు. 2500 గజాల స్థలంలో అన్ని అత్యాదునిక వసతులతో బొట్టుగూడ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను నిర్మించడం జరిగిందని, పేదవాడు చదువుకోవాలని, చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని మంత్రి అన్నారు. బొట్టుగూడ ప్రభుత్వ ప్రాథమిక ,ఉన్నత పాఠశాల రొటీన్ పాఠశాల కాదని, సంప్రదాయ విద్య కాకుండా అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా ఒక పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా వాల్డాఫ్ విద్యా విధానాన్ని  ఈ పాఠశాలలో అమలు చేయడం జరుగుతుందన్నారు. పాత సిలబస్ తో పాటు, సీబీఎస్ఈ ని కూడా అమలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పాఠశాల ద్వారా అనుభవాత్మక విద్యను నేర్పించడం జరుగుతుందని తెలిపారు. “ఈ రోజుల్లో మనం చూస్తున్న సంప్రదాయ విద్య, ఎక్కువ మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోంది.  పిల్లలను ఆలోచించేందుకు కాకుండా కేవలం గుర్తుపెట్టుకుని పరీక్షలు రాయమని ఒత్తిడి చేస్తోంది.  ఈ ఒత్తిడిలో పిల్లల సహజ కుతూహలం, సృజనాత్మకత నశించిపోతున్నాయి. చదువు ఒక ఆనందకరమైన ప్రయాణంగా కాకుండా ఒక పోటీగా మారుతోంది. ఈ పరిస్థితిని మార్చాలనే ఆలోచనతోనే మేము వాల్డార్ఫ్ విద్యా విధానం నుంచి ప్రేరణ పొందాం. వాల్డార్ఫ్ విద్య ప్రకారం పిల్లలు మూడు విధాలుగా ఎదగాలి ? ఆలోచన, భావన, కార్యాచరణ. అందుకే మా పాఠశాలలో అనుభవాత్మక విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నాం.  గార్డెన్ పనుల ద్వారా సహనం నేర్పిస్తున్నాం, ప్రకృతితో అనుబంధం పెంచుతున్నాం. కుండల తయారీ, రాయి చెక్కుదల ద్వారా ఏకాగ్రతను, సృజనాత్మకతను పెంపొందిస్తున్నాం. ఇసుకతో ఆటల ద్వారా పిల్లల కల్పనాశక్తిని విస్తరిస్తున్నాం. నృత్యం, యోగా ద్వారా శరీరం?మనస్సుకు సమతుల్యత తీసుకొస్తున్నాం.  ఇండోర్ ఆటల ద్వారా సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలను పెంచుతున్నాం. అదే సమయంలో పిల్లలు ఆధునిక ప్రపంచంలో పోటీ పడాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని కూడా మేము విస్మరించలేదు. అందుకే పూర్తిగా డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేశాం. ఆధునిక కంప్యూటర్ ల్యాబ్, స్టెమ్ విద్య పరిచయం, మంచి గ్రంథాలయం, స్పోర్ట్స్ రూమ్స్, లిఫ్ట్ సదుపాయం, స్మార్ట్ లెర్నింగ్ టూల్స్? ఇవన్నీ పిల్లలకు బలమైన సాంకేతిక అవగాహన ఇవ్వడానికే. ఈ పాఠశాల సంప్రదాయ విద్యకు, వాల్డార్ఫ్ ప్రేరణతో కూడిన విద్యకు మధ్య ఉన్న సమతుల్యమైన సమ్మేళనం.

పాఠ్యాంశాలు మారవు. కానీ వాటిని నేర్చుకునే విధానం మాత్రం మారుతుంది. అదే విషయాల్లో సృజనాత్మకతను, కార్యాచరణను, జీవన నైపుణ్యాలను జోడిస్తున్నాం. అందుకే మా పిల్లలు బలమైన మౌలిక అవగాహనతో ఎదుగుతున్నారు. వారు పరీక్షలకు సిద్ధంగా ఉంటారు, వృత్తులకు సిద్ధంగా ఉంటారు, అంతకంటే ముఖ్యంగా పోటీజీవితానికి సిద్ధంగా ఉంటారు.

నల్గొండ జిల్లాలో నిరుద్యోగ యువత నైపుణ్యాల పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగానే నైపుణ్యాల అభివృద్ధి సంస్థను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఉస్మానియా, కాకతీయ తర్వాత మహాత్మా గాంధీ యూనివర్సిటీనే అతిపెద్ద యూనివర్సిటీగా ఉందని, ఇటీవలే మహాత్మా గాంధీ యూనివర్సిటీలో  ఎల్ ఎల్ బి ,బీ ఫార్మసీ, కోర్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎస్ఎల్ బిసీ వద్ద నిర్మిస్తున్నామని ,రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. పిల్లలపై ఒత్తిడి లేకుండా విద్య నేర్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.

నల్గొండ అభివృద్ధిలో భాగంగా 800 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు తీసుకొని రావడం జరిగిందని, రానున్న రెండేళ్లలో నల్గొండ రూపురేఖలను మార్చడం జరుగుతుందని అన్నారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల ద్వారా మంచి విద్యను అందించడం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ,పాఠశాల ద్వారా ఆణిముత్యాల లాంటి విద్యార్థులను తయారు చేయాలని, ఐఏఎస్, ఐపీఎస్, సైంటిస్టులను తీర్చిదిద్దాలని, అలాగే పేదవారి చదువు కోసం సహకారం అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బొట్టుగూడ పాఠశాల ప్రవేశాల ఆధారంగా అవసరమైతే అదనపు గదులను నిర్మిస్తామని ఆయన వెల్లడించారు .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ బొట్టుగూడ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను 8 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని నిర్మించడం అభినందనీయమని అన్నారు. ఈ పాఠశాలలో చదువుతోపాటు, ఇతర కార్యక్రమాలను నేర్పించడం జరుగుతుందని, నేర్చుకోవాలనే తపనతోనే పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆర్టిఫిషియల్ అభ్యసన ద్వారా విద్యను అందించడం జరిగిందని, క్రాఫ్ట్, ఆర్ట్ టీచర్స్ సైతం ఈ పాఠశాలకు డెప్యూటషన్ పై పంపడం జరిగిందన్నారు. పాఠశాల ద్వారా మంచి పౌరుడిగా, బాధ్యతగల పౌరుడిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు బొట్టుగూడ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపయోగపడుతుందన్నారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశంలోనే బొట్టుగూడ లాంటి పాఠశాల ఉండదన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్ష్యులు హాఫీజ్ ఖాన్,ప్రతీక ఫౌండేషన్   సీఈఓ గోనా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి లు మాట్లాడారు.

బొట్టుగూడ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన లైబ్రరీ, పాఠశాల ఇండోర్ గేమ్స్, కంప్యూటర్ ల్యాబ్ లు, అన్నింటిని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి కలియతిరిగారు .

ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర,  మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు అధికారులు, పాఠశాల హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మల దీవెనలు కోరా



మొదటి పేజీ తరువాయి...

కలిసి వెళ్లారు గద్దెపై కొలువుతీరిన అమ్మవార్లకు ఎమ్మెల్యే శంకర్ మొక్కలను చెల్లించుకున్నారు. మొదట సమ్మక్క అమ్మవారిని ఆ తర్వాత సారళమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం గోవిందరాజు పగిడిగిద్దరాజును దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు చీర సారె సమర్పించుకున్నారు. అమ్మవార్ల దీవెనలు ప్రజలందరి పైన ఉండాలని కోరుకున్నట్లు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు తెలిపారు కోరిన కోర్కెలు తీరుస్తూ ప్రజల కష్టాలను దూరం చేస్తున్న సమ్మక్క సారక్క దేవతలకు రుణపడి ఉండాలని పేర్కొన్నారు ఎమ్మెల్యే వెంబడి స్థానిక నాయకులు ఉన్నారు.

# తిర్యాని బ్లాక్‌లో పక్కా కార్యాచరణ

## కలెక్టర్ కె. హరిత



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** సంపూర్ణత అభియాన్?2.0లో భాగంగా ఆకాంక్షిత తిర్యాని బ్లాక్‌లో , జిల్లా బ్లాక్ లోని అంశాల పై అధికారులు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ కే హరిత అన్నారు. తిర్యాని మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో సంపూర్ణత అభియాన్ 2.0 లో భాగంగా అకాక్షింత తిర్యాని బ్లాక్ జిల్లా బ్లాక్ కార్యక్రమం తెలంగాణ జీవనోపాదుల కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా అధికారులు మండల అధికారులతో సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ కె హరిత అదనపు కలెక్టర్ దీపక్ తివారి తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నీతి ఆయోగ్ భాగంగా సంపూర్ణత అభియాన్?2.0 కార్యక్రమంలో తిర్యాని బ్లాక్‌లో విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్నెట్ సదుపాయం గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అంశాలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, తాగునీటి , మరుగు దొడ్లు ,ప్రహరి నిర్మాణాలు , విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు బాలికల కోసం ప్రత్యేక మరుగు దొడ్లు నిర్మాణంలో పురోగతి సాధించాలన్నారు

గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సక్రమంగా పోషకాహారం అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ సమ్మిలిత జీవనోపాదుల కార్యక్రమం క్రింద ఆధార్ కార్డు, పెన్షన్, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, బ్యాంక్ ఖాతా, పక్కా గృహాలు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి మౌలిక వసతులు కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, పశు సంవర్ధక శాఖ అధికారి సురేష్ విద్య , వైద్య, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ఎంపీడీవో మల్లేష్, తహసీల్దార్ శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**గ్రామీణ ఉపాధి హామీ చట్టంతోని పేదలకు జీవనాధారం**

**వికసిత్ భారత్ పేరుతో ఉపాధి హామీని నిర్వీరం చేసే ప్రయత్నం**

**గ్రామీణ కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర విధానాలు**

**మహాత్మా గాంధీ పేరును తొలగించడమే లక్ష్యంగా కొత్త చట్టం**

**లేబర్ కోడ్లతో సంఘాలు సమ్మె హక్కులు కోల్పోయే ప్రమాదం**

**రైతులు కూలీల హక్కుల పరిరక్షణకు ఏఐకేఎంఎస్ పోరాటం**

**రైతు ఉద్యమ అమరులకు ఘన నివాళులు**

**రైతు అమరుల త్యాగాల ఫలితంగానే వ్యవసాయ చట్టాలు రద్దు**

**నాగారం ఎంపీడీవో ఎ. భీంసింగ్ కు వినతిపత్రం**

**ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సంపేట కాశయ్య**



**నాగారం అక్షిత న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం సూర్యాపేట జిల్లా నాయకులు సంపేట కాశయ్య అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని అంటూ అఖిల భారత రైతుకుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. భీంసింగ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే ఆ చట్టాన్ని రద్దుచేసి, దాని వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని తీవ్రంగా విమర్శించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన లక్ష్యంగా, పలకడానికి కూడా వీలులేని హిందీ, ఇంగ్లీష్ పదాలతో కూడిన కొత్త పేరును పెట్టారని ఆరోపించారు. తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానమని పేర్కొంటూ, వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల దీర్ఘకాల పోరాటంతో వెనక్కి తగ్గాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ఏడాది పాటు సాగిన రైతు ఉద్యమంలో అనేకమంది రైతులు అమరులు కాగా, వారి త్యాగాల ఫలితం గానీ ప్రభుత్వం రెండు చేతుల క్షమాపణ చెప్పి చట్టాలను రద్దు చేసిందని అన్నారు. అదేవిధంగా ఇప్పుడు కూడా ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జాజుల సామేలు, డి. కొత్తపల్లి సర్పంచ్ దోమలపల్లి సంధ్య గోవర్ధన్, కడారి సైదులు, పల్లెర్ల సోమయ్య, తంగేళ్లపల్లి విక్రమ్, లింగయ్య, నాతి బాలరాజు, కాసం పవన్ కుమార్, పడిశాల సంజీవ్ తదితరులు

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**మాజీ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి**



**నారాయణపేట, అక్షిత న్యూస్ :** పచ్చటి పంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి కోరారు. మంగళవారం నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి మాజీ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి హాజరై పూజలు చేపట్టారు. ఎల్లమ్మవ్వకి తొలి పూజ నిర్వహించిన శివ కుమార్ రెడ్డి అంతా పచ్చగా ఉండాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు, యువకులు, రైతులు అందరూ సంతోషంగా ఉండాలని ఎల్లమ్మ తల్లిని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, భక్తులు, గ్రామస్తులు మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిజిజెయల్ఎ 475 అసోసియేషన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్- 475 ,2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిలర్ పి. సత్యనారాయణ మరియు అసోసియేషన్ మెంబెర్స్ స్టాఫ్ పాల్గొన్నారు, అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే ప్రాక్టికల్ పరిక్షలు, థియరీ పరీక్షలుకు అందరు కష్టపడి పనిచేసి పబ్లిక్ పరిక్షలను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## సొంతూరిపై మమకారం.. బడి అభివృద్ధికి సహకారం

**50,000 విలువైనా బెంచిలు, వాటర్ ఫిల్టర్ క్యాండిల్స్ బహుకరణ**

**దాత బొల్లు జేలెంధర్ రెడ్డిని సన్మానించిన ఉపాధ్యాయులు**



**నార్కట్ పల్లి,అక్షిత న్యూస్:** మండలంలోని చౌడంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి బొల్లు జేలంధర్ రెడ్డి అన్న కుమారుడు కీర్తిశేషులు బొల్లు సతీష్ రెడ్డి జ్ఞాపకార్థంగా ?50,000 వేలు విలువైన 10 బెంచిలు, అలాగే విద్యార్థులు త్రాగే నీరు వాటర్ ఫిల్టర్ క్యాండిల్ అందజేశారు. ఈ సందర్భంగా దాత బొల్లు జేలెంధర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి అన్నివేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం దాతను పాఠశాల తరపున శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట స్వాతి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ చెర్కుపల్లి కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరమణ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధానికి గ్రామ ప్రజల తీర్మానం



**వలిగొండ/ అక్షిత న్యూస్:**వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో నేటి నుండి బెల్టు షాపుల ద్వారా హోటళ్ల ద్వారా గ్రామంలో మద్యం విక్రయించకూడదని 26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్,పాలకవర్గం,గ్రామ ప్రజలు,మహిళా సంఘాలు, యువజన సంఘాలు గ్రామంలో సంపూర్ణ మద్యపానానికి తీర్మానం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో మద్యం విక్రయం చేస్తే గ్రామ ప్రజల తీర్మానం ప్రకారం 50 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.గ్రామంలో మద్యపానం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రమాదాల బారిన పడి తనువులు చాలిస్తున్నారని గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధానికై తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి,ఉపసర్పంచ్ బడక శ్రీనివాస్ వార్డు సభ్యులు గూడూరు సుగుణమ్మ,సామ రాజేందర్ రెడ్డి,సామల చైతన్య,బత్తుల భిక్షం వాకిటి కొండల్ రెడ్డి,జక్క వెంకట్ రెడ్డి,సామ రాంరెడ్డి,గుర్రం కిష్టారెడ్డి,యం నవీన్,సునీత, పద్మ,బుచ్చమ్మ,పూలమ్మ,ఎస్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్య నిమిత్తం దేహదానం

**ఒకరి అవయవ దానం ఎంతోమంది వైద్య విద్యార్థులకు గొప్ప విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకం వంటిది**




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ దేశాయిపేట షాది ఖాన లో తాత్కాలిక నివాసి మోతే సమ్మయ్య 56 మంగళవారం మరణించగా, తల్లి లక్ష్మి, భార్య భాగ్యమ్మ, తమ్ముడు సారం గపాణి, మరదలు సమ్మక్క కుటుంబ సభ్యులు సమాజ హితం కోరి, వైద్య విద్యా నిమిత్తం, మెడికల్ కాలేజీకి దేహదానం చేయుటకు అంగీకరించారు, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్స్ లో దేహాన్ని కాకతీయ మెడికల్ కాలేజీ అనాటమీ విభాగంలో ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, అనాటమీ విభాగపతి డాక్టర్ శశికాంతా, సిబ్బంది ప్రేమ్ కుమార్, యాదగిరి, ప్రణయ్ లకు అప్పగించారు.అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.దేహ దానంతో బావి వైద్యులు శస్త్ర చికిత్సలను,శాస్త్ర పరిశోధనలను, వైద్య విద్యను నేర్చుకుంటారని అన్నారు. దేహ దానం చేసిన కుటుంబ సభ్యులకు,



ధన్యవాదములు తెలపనైనది. ఈ శరీర దానానికి పూర్తి సమన్వయం సహకారం అందించిన పాలడుగుల సురేందర్ ,సతీమణి,నిర్మల కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, పాలడుగుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టు ఆదాయం ఘనం! అభివృద్ధి శూన్యం!!



**నార్కెట్ పల్లి,అక్షిత న్యూస్** మండల పరిధిలోని చెరువుగట్టు గ్రామంలో ఉన్నటువంటి తెలంగాణలోనే రెండవ అతిపెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న భక్తుల కోరికలను తీరుస్తున్న శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 23 నుండి 30 వ తారీకు వరకు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగ సోమవారం తెల్లవారుజామున జరిగినది. ఈ కళ్యాణ మహోత్సవ సందర్భంగా చెర్వుగట్టు గుట్ట పైన స్వామి వారి ప్రసాద విక్రయంల ద్వారా రూ.12,27,920, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2,35,200, కళ్యాణ టికెట్ల ద్వారా రూ.1,95,000 , మరియు ఇతర ఆర్జిత సేవల ద్వారా రూ.33,500 లు అన్ని విభాగాల నుండి మొత్తం రూ. 16,91,620 ఆదాయం వచ్చిందని ఇట్టి ఆదాయం ఇట్టి ఆదాయం గత సంవత్సరము శ్రీ పార్వతి జడ రామేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవములతో పోల్చి చూడగా ప్రస్తుత సంవత్సర ఆదాయం అధికంగా ఉందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సాల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంత ఆదాయం వస్తున్న కళ్యాణం రోజున భక్తులకు సరైన మౌలిక సదుపాయాలు మరి ముఖ్యంగా మహిళలకు చిన్నపిల్లలకు మరుగుదొడ్లు, త్రాగునీరు కల్యాణ కట్ట దగ్గర ఉన్న భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని భక్తజనం ఆరోపిస్తున్నారు. రవాణా సౌకర్యం సరైన సౌకర్యం కల్పించకపోవడంతో భక్తులు నరకయాతన అనుభవిస్తూ కళ్యాణంకి చేరుకున్నారు.

## ఘనంగా చిన్నారి రియో సామ్రాట్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి ఆశీర్వదించిన ఏఐసిసి సభ్యులు రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి....**



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** కల్మషం లేని గుణంతో ఉన్న రియో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, ఆ దేవుడు చిన్నారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు ఏఐసిసి సభ్యులు,దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు.మంగళవారం సూర్యాపేట మున్సిపల్ పరిధి 3వ వార్డు బీబీగూడెంలో జరిగిన పడిదల జానకి రామ్ – మెర్సీలిల్లీ దంపతుల కుమారుడు రియో సామ్రాట్ మూడవ జన్మదిన వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రియో సామ్రాట్ భగవంతుడు ఇచ్చిన వరంతో సమాజానికి ఎంతో ఉపయోగ పడతాడని,ఆ విధంగా తలిదండ్రులు జానకి రాములు, మెర్సీలిల్లీలు తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.జీవితంలో కొత్త ఆశలను, విజయాలను తీసుకురావాలి.రియో సదా సంతోషంగా ఉంటూ,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా దీవిస్తున్నట్లు చెప్పారు.చిన్ననాటి నుంచి ఆయన కలలన్నీ నిజమై, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశీర్వదిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ పుట్టినరోజు వేడుకలు రియోకి చిరస్మరణీయంగా నిలిచి పోవాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పడిదల శంకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,దండు మైసమ్మ దేవాలయ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కల్పగిరి వెంకన్న,మాజీ కౌన్సిలర్ ధరావత్ రవి కుమార్,సర్వారం పిఏసిఎస్ మాజీ చైర్మన్ దోసపాటి సరోజనమ్మ,నాయకులు లాలు నాయక్, పడిదల వెంకన్న, వేదాసు జనార్ధన్,కోడి సైదులు,బిక్షం నాయక్,టిఎన్జీఓ నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్,టిఎన్జీఓ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యాం, ఉపాధ్యక్షులు బచ్చలకూరి శ్రీనాథ్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అయోధ్య,తోట నర్సయ్య బొజ్జ ఎడ్వర్డ్,ఊటుకూరి రవీందర్,తల్లాడ చందన్, నాగభూషణం,బొజ్జ సంజయ్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ దినోత్సవం



**నార్కట్ పల్లి,అక్షిత న్యూస్** మండల కేంద్రంలో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం థామస్ అల్వా ఎడిషన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం ఎలక్ట్రీషన్ జెండాను యూనియన్ అధ్యక్షులు మర్రి యాదగిరి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేడు విద్యుత్ విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే భేదం లేక అన్ని పనులు సులువుగా చేసుకునేందుకు కారణం థామస్ అల్వా ఎడిషన్ కృషి అని కొనియాడారు. థామస్ అల్వా ఎడిషన్ బల్బుని కనిపెట్టిన జనవరి 27 నఎలక్ట్రీషన్ దినోత్సవం గా పరిగణిస్తూ ఎలక్ట్రీషన్లు అంత పండగలాగా ఘనంగా జరుపుకుంటామని అన్నారు. ఎలక్ట్రీషన్స్ అందరం ఐక్యతతో సంఘం బలోపేతనికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడ వెంకన్న, బెల్లి దశరథ, బట్టబోతుల అజయ్, ఉపాధ్యక్షులు దబ్బేటి కనకారావు, కోశాధికారి అంజన్ గౌడ్ ,సహాయ కార్యదర్శి పి సత్తిరెడ్డి ,ఆర్గనైజర్ ప్రచార కార్యదర్శి ఉడుగు చిరంజీవి, దార వెంకన్న ,ఎలక్ట్రీషన్ రమేష్ చందు ,శివశంకర్ ,రవి, పరమేష్, కర్ణే శ్రీనివాస్ రెడ్డి,ఎర్ర యాదగిరి, బోయ కృష్ణయ్య, చందు, మేడబోయిన సాయి, నడింపల్లి కిరణ్, బెల్లి మహేష్, భీంపాక పరమేష్, దేప సురేందర్ రెడ్డి, బండ రఘు, శివ పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# ప్రశాంత పచ్చని ప్రగతిశీల నగరంగా ఖమ్మం

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రోడ్ల విస్తరణతోనే సుందర నగరం**

**నగరంలోని 36వ డివిజన్ లో రజక భవన్ నిర్మాణానికి శంఖుస్థాపన, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ప్రశాంత పచ్చని ప్రగతిశీల నగరంగా ఖమ్మం రూలకల్పనకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక 36వ డివిజన్ లో 63 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రజక భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, రూ. 2.43 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి మంత్రివర్యులు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్స్ సిబ్బందిని పెంచి 12 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజారోగ్యం కోసం పట్టణ పీహెచ్సీ ల ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పిహెచ్సి లతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి లోడ్ తగ్గుతుందని అన్నారు. ఆరోగ్య కేంద్ర సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మధ్య తరగతి పేద వారికి ఉపయోగం కలుగుతుందని అన్నారు. కోట్ల రూపాయలు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ఏమి ఉపయోగం లేదని, జనాభాకు తగ్గట్టు రహదారుల విస్తరణ చేస్తే వ్యాపారం బాగా ఉంటుందని విలువ పెరుగు తుందని నగరం అందంగా తయారవు తుందని తెలిపారు. రోడ్ల విస్తరణతోనే మీ ఆస్తులకు విలువ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. కస్బా బజార్ విస్తరణతో బ్రాండెడ్ షో రూమ్ లు వచ్చాయని తెలిపారు. చుట్టుపక్కల జిల్లాల వారు ఖమ్మం లో నివసించేలా మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. విస్తరణలో కోల్పోయిన వారికి అన్ని విధాలా న్యాయం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అన్ని కులాలు వర్గాల వారు సామరస్య జీవనం ఉండేలా ఖమ్మం నగరాభివృద్ధి చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు కార్పొరేటర్లు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఆశ వర్కర్‌గా దేవులపల్లి అరుణ....



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**రిపబ్లిక్ డే సందర్భంగా విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్ననీదుకు ప్రభుత్వం నంగునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నికి చెందిన దేవులపల్లి అరుణను మండలం లో చేస్తున్నటువంటి సేవలను జిల్లా స్థాయిలో ఉత్తమ ఆశా వర్కర్ గా గుర్తించి జిల్లా కలెక్టర్ కె. హైమవతి ,ఐ ఎ ఎస్ రాష్మీక పెరుమాళ్ ఐ పి ఎస్ ల చేతుల మీదుగా ప్రతిభా ప్రశంసా పత్రం అందుకున్నారు . ఈ సందర్భంగా దేవులపల్లి అరుణ మాట్లాడుతూ నాకు ఎల్లప్పుడు అన్ని వేళల పూర్తి సహాయ సహకారాలు అందించి సహకరించన నా పై అదికారులకు, నంగునూర్ గ్రామ ప్రజాప్రతినిధుల మరియు గ్రామ ప్రజలకు నా కృతజ్ఞతలు తెలియజేస్తూ సేవలలో మరింత ముందు ఉంటానని తెలియజేశారు.

# కానిస్టేబుల్ ప్రవీణ్‌కి ఉత్తమ పురస్కారం

**రిపబ్లిక్ డే సందర్భంగా ఎస్పీ, కలెక్టర్ చేతులమీదుగా అందజేత**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** రామన్నపేట పోలీస్ స్టేషన్ లో క్రైమ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ ఉత్తమ సేవ పురస్కారం కి ఎంపికయ్యారు. జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా ఆయనకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, కలెక్టర్ హనుమంత రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ పురస్కారం ఎంపిక కావడంతో తమపై మరింత బాధ్యత పెరిగిందని, ఇదే నమ్మకం, విశ్వాసం తో సేవలు అందిస్తూ ప్రజలు, అధికారుల మన్ననలు పొంది సేవ చేస్తానని అన్నారు

# ఓసి జాక్ ఈ డబ్ల్యు సి శేరిలింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియామకం..

**నియోజకవర్గంలోని అగ్రకుల నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా కార్యాచరణ..**

**ఫిబ్రవరి 23 ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా విజయవంతం చేయాలని పిలుపు ..**




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** ఓసి-జేఏసీ-ఈడబ్ల్యుసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, శేరిలింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియమితులయ్యారు. మదినగూడ లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓసి జేఏసీ జాతీయ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి లు వినోద్ రావుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్ల సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. అగ్రకులాల్లోని నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా ఓయూ జేఏసీ ఏర్పడిందని అన్నారు. ఇటీవల జరిగిన వరంగల్ సింహగర్జనను భారీ విజయవంతం చేసిన ఓసిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అగ్రకుల సంఘాల నాయకులందరూ ఏకమై ఓసీల్లోని నిరుపేదల హక్కులే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ క్రమంలోనే శేరిలింగంపల్లిలోని అన్ని వర్గాల వారితో మంచి సత్సంబంధాలు కలిగిన వినోద్ రావుని ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా నిర్ణయించడం కావాలి జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ.. 1986 నుంచి తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానని ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశానని అన్నారు. హైదరాబాద్ కి వచ్చాక తన మిత్రుడు ప్రస్తుత కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ద్వారా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కు దగ్గర అయ్యానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశానని తెలిపారు. 2002లో శేరిలింగంపల్లి సేవాదళ్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ వై ఎస్ ఆర్ పాదయాత్రలో కీలకపాత్ర పోషించిన నేపథ్యంలో నాటి మంత్రి సబితా ఇంద్రా రెడ్డి రంగారెడ్డి జిల్లా సేవాదళ్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారని, ఆ తర్వాత గ్రేటర్ సేవాదళ్ చైర్మన్ గా సేవలందించాలని తెలిపారు. అదేవిధంగా మదినగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయం చైర్మన్ గా ఆలయ పునర్నిర్మాణం లో కీలక భూమిక పోషించానని అన్నారు. ఈ క్రమంలోనే నా పనితీరును గుర్తించి ఓసీ జేఏసీ ఈడబ్ల్యూఎస్ జాతీయ, రాష్ట్ర నాయకత్వం నన్ను రాష్ట్ర కమిటీ లో ఉపాధ్యక్షుడిగా తీసుకొని శేరిలింగంపల్లి అధ్యక్ష బాధ్యతలను అప్పగించారని అన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నియోజకవర్గంలో ఉన్న ఓసి కులాల్లోని నిరుపేదల అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఓసీలలో 10% మాత్రమే ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది ఉన్నారని మిగిలిన 90 శాతం మంది రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. రిజర్వేషన్ల కారణంగా అగ్రకులాల్లోని నిరుపేద విద్యార్థులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య వైద్య ఆర్థిక సామాజిక రంగాలలో వెనుకబడిన ఓసి వర్గాల్లోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వారి హక్కుల కోసం పోరాడేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 23న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ఓ సి జె ఎస్ సి మహా ధర్నాను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి అగ్రకుల నిరుపేదలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓసి జెఏసి రాష్ట్ర కార్యదర్శులు కొడాలి శ్రీధర్, శేరి అంతిరెడ్డి, విద్యాసాగర్ సభ్యులు దండమూరి ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పురస్కారం అందుకున్న కరెంట్ ఏఈ సతీష్ కుమార్

**రిపబ్లిక్ డే సందర్భంగా అందజేత**



**ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో** విద్యుత్ శాఖలో ఉత్తమ అధికారి గా సేవలు అందించినందుకు గానీ చౌటుప్పల్ మండల పరిధిలోని ఏఈ సతీష్ కుమార్ కి అవార్డు ప్రకటించారు. జనవరి 26 నాడు కలెక్టర్ కార్యాలయంలో లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎస్పీ అక్షాంశ్ యాదవ్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. ఈ పురస్కారం రావడం తో మరింత బాధ్యత పెరిగిందన్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## ఘనంగా ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**





77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి బిహెచ్ఇఎల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని హాస్టల్ విద్యార్థులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలోపాల్గొని గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం యొక్క విశిష్టత గురించి, దేశభక్తి గురించి దేశ సేవకులు గురించి చెప్పారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్,కిష్టయ్య, నవనీత, వనజ కుమారి, శ్రీదేవి, బిజెపి కార్యకర్తలు రాజేందర్, సాయి వెంకట హర్ష తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె నోటీసును సీఎంహెచ్వోకు అందించిన యూనియన్ నేతలు



**వరంగల్, అక్షిత బ్యూరో:** ఫిబ్రవరి 12వ తారీకు జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజా రెడ్డి కి అందజేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య, నరేష్ వరంగల్ హనుమకొండ జిల్లాల మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు సింగారపు కృష్ణ రెంటాల కోటేశ్వర్ కార్యదర్శులు జన్ను ప్రకాష్ బరుపట్ల మహేష్ మండల నాయకులు సాంబయ్య,నవీన్, నవనీత, సుజాత, కవిత,సునీల్, రాజు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం రాకతో దారికి మోక్షం.



**నడిగూడెం, అక్షిత న్యూస్:** గ్రామంలో ఐదవ వార్డులో ఎన్నో ఏళ్లుగా రాకపోకలు లేకుండా కంపచెట్ల తో నిండి ఉన్న రహదారిని నూతన సర్పంచ్ గా దున్న శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పాలకవర్గ సభ్యులతో చర్చించి కంప చెట్లను తొలగించి రహదారిని శుభ్రం చేశారు. గ్రామంలో ఖాళీగా ఉన్న ఇంటి స్థలాలలో పెరిగిన కంపచెట్లను యజమానులు తొలగించాలని, ఖాళీ స్థలాలలో ఉపయోగపడే పండ్ల మొక్కలు, పూల మొక్కలను నాటాలని కోరారు.రహదారి శుభ్రంచేయటంతో ప్రజలు రాకపోకలకు పడ్డ ఇబ్బందులు తొలగడంతో ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చట్ట ఉల్లంఘన తగదు

**ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన డాక్టర్ అర్షియా సేథి**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి** చట్టాలను మనం గౌరవిస్తే,అవి మనకు చట్టపరమైన రక్షణలను కల్పిస్తాయని,చట్ట ఉల్లంఘన తగదని ఫుల్ బ్రైట్ ఫెలో (రెండుసార్లు),విద్యావేత్త,కేఆర్ఐ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, అన్ మ్యూట్ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ అర్షియా సేథి స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళలు విభాగం ఆధ్వర్యంలో 'మౌనాన్ని వీడడం: నేటి భారత దేశంలో కళలు, చట్టం'అనే అంశంపై ఆమె మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు.డాక్టర్ సేథీ మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్) గురించి సమగ్రమైన అవలోకనాన్ని అందించారు.ముఖ్యంగా సాహిత్య, సంగీత రచనలలో కాపీరైట్,భౌగోళిక సూచనలు (జీఐ),సంబంధిత మినహాయింపులపై దృష్టి సారించి,అనేక చారిత్రాత్మక న్యాయ కేసుల ద్వారా తన వాదనలను వినిపించారు. ఐపీఆర్ అనేవి పారిశ్రామిక, శాస్త్రీయ,సాహిత్య,కళా రంగాలలో మేధో కార్యకలాపాల నుంచి ఉత్పన్నమయ్యే సృజనలను రక్షించే చట్టపరమైన హక్కులని ఆమె వివరించారు.ఉద్యోగ కల్పన,ఆదాయ సృష్టి, ఆర్థిక వృద్ధిలో వాటి కీలక పాత్రను ఆమె విశదీకరించారు.డాక్టర్ సేథీ కాపీరైట్, ట్రేడ్ మార్కులు,సాహిత్య దొంగతనం, పైరసీ వంటి మేధో సంపత్తి హక్కుల ముఖ్య రూపాలను వివరించారు.అలాగే,ప్రింట్,కొత్త మీడియా,కళలు,ప్రసార మాధ్యమాలు, చలనచిత్రాలు, నాటక కళలు,సంగీతం వంటి రంగాలను సృజిస్తూ,1957 కాపీరైట్ చట్టం, దాని 2012 సవరణల గురించి చెప్పారు. కాపీరైట్ ను 'హక్కుల సమూహం'గా ఆమె అభిర్ణించారు.ప్రచురించిన, ప్రచురించని అసలైన రచనలకు ఇది వర్తిస్తుందని,ఇందులో సానుకూల,ప్రతికూల హక్కులుంటాయని చెప్పారు.కష్టం,సృజనాత్మకత సూత్రాలతో పాటు వాస్తవికత యొక్క పరీక్షలను ఆమె వివరించారు.కళా సంప్రదాయాలలో గురువుల హక్కులను,రచనలు గౌరవం పొందుతున్నప్పటికీ,ఏ వ్యక్తి కూడా ఒక కళారూపంపై గుత్తాధిపత్యాన్ని హక్కును కోరలేరని డాక్టర్ సేథీ స్పష్టీకరించారు.కాపీరైట్ కు మినహాయింపులను వివరిస్తూ, కళాకారుల నైతిక హక్కులు, క్రియేటివ్ కామన్స్,సక్రమ వినియోగం,కాపీరైట్ గడువు తీరిపోవడం వంటి అంశాలను డాక్టర్ సేథీ చర్చించారు.తొలుత, కార్యక్రమ సమన్వయకర్త వైష్ణవి అతిథిని స్వాగతించి,సభికులకు పరిచయం చేశారు.లలిత, ప్రదర్శన కళల విభాగానికి చెందిన డాక్టర్ లలిత సింధూరి, డాక్టర్ ఆదిశేషయ్య అతిథిని జ్ఞాపికతో సత్కరించారు.



# పసులూరు మోడల్ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

**6వ తరగతిలో వంద సీట్లు 100 సీట్లు 7వ తరగతి వరకు ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష**

**గ్రామీణ విద్యార్థులకు ఇంగ్లీష్ మాద్యములో ధాన్యమైన విద్యే లక్ష్యంగా ఆదర్శ పాఠశాలలు**

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్గూరి చంద్రబాబు**

నాగారం అక్షిత న్యూస్ :- మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలో రాబోయే 2026 - 27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బల్గూరి చంద్రబాబు మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరవ తరగతిలో మొత్తం 100 సీట్లకు, అలాగే ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు, ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇంగ్లీష్ మాద్యమంలో నాణ్యమైన, ఆధునిక విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ క్రమంలో పసునూరు ఆదర్శ పాఠశాల ఫలితాల్లో





ముందంజలో నిలుస్తూ కార్పొరేట్ స్థాయి విద్యకు ధీటుగా నిలుస్తోందని అన్నారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులకు వైద్య, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలలో ర్యాంకులు సాధించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. 9వ తరగతి నుంచి ఉన్నత విద్య దశ వరకు విద్యార్థులందరికీ సమాచార సాంకేతికత, బ్యూటీ అండ్ వెల్నెస్ వంటి వృత్తి విద్య కోర్సులలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, 2025 - 26 విద్యా సంవత్సరంలో 14 లక్షల 70 వేల రూపాయలతో కృత్రిమ మేధ ల్యాబ్ నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. విశాలమైన ప్రాంగణంలో అన్ని సౌకర్యాలతో కూడిన తరగతి గదులు, పెద్ద గ్రంథాలయం, ప్రతి విషయానికి ప్రత్యేక ప్రయోగశాలలు, నిరంతర పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని అన్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణతో పాటు పాఠశాల విద్యార్థులకు స్కౌట్ అండ్ గైడ్స్, ఉన్నత తరగతి విద్యార్థులకు జాతీయ సేవా పథకం సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. వివిధ గ్రామాల నుంచి విద్యార్థులను పాఠశాలలకు తీసుకురావడానికి ప్రత్యేకంగా రెండు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలల అధికారిక వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సాధారణ వర్గాల విద్యార్థులు 200 రూపాయలు బిసి, ఎస్సీ, ఎస్టి, దివ్యాంగులు ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్థులు 125 రూపాయల పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జనవరి 28 వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని, హాల్ టికెట్లు ఏప్రిల్ 9వ తేదీ న విడుదల చేస్తారని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 18 వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరవ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతుల నుంచి పదవ తరగతి పరీక్షలు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందని అన్నారు. పసునూరు ఆదర్శ పాఠశాలనే పరీక్ష కేంద్రంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నాగారం, తుంగతుర్తి మండలాలతో పాటు పరిసర ప్రాంతాల్లో అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్గూరి చంద్రబాబు తెలిపారు.

# పకడ్బందీగా మున్సిపల్ ఎన్నికలు చేపట్టాలి

**మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**వనపర్తి జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** మున్సిపల్ సాధారణ ఎన్నికలు పకడ్బందీగా, పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ఎనికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు.మంగళవారం ఎన్నికల నోటిఫికేషన్ జారి చేసే ముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు.

జనవరి, 28 నుండి 30వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 31న స్క్రూటినీ, వ్యాలిడిటీ ఉన్న నామినేషన్ల విడుదల. ఫిబ్రవరి, 1న ఆర్డీఓ కు అప్పీల్ చేసుకునే అవకాశం, ఫిబ్రవరి 2న అప్పీల్ పరిష్కారం. ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు సాయంత్రానికి నామినేషన్ల తుదిజాబితా విడుదల. ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నిక నిర్వహణ, ఫిబ్రవరి 13వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 80 వార్డులకు గాను 6 ఎస్.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి బృందాలను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖ సహకారంతో అత్యంత పకడ్బందీగా ఎన్నికల నియమ నిబంధన మేరకు పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో చేపట్టిన కట్టుదిట్టమైన భద్రతనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈసారి పార్టీల గుర్తు పై ఎన్నికలు ఉంటాయి కాబట్టి మరింత పగడ్బందీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేవిధంగా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్, సమావేశం ఎన్నికల ప్రవర్తన నియమావళి పై దిశా నిర్దేశం జనవరి, 27న ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో వచ్చిందని తెలిపారు. 24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాల్లో రాజకీయ నాయకుల ఫ్లెక్సీ లు, క్యాలండర్ లు, గోడ పైన రాతలు తొలగించాలని, విగ్రహాలకు తొడుగులు వేయాలని, 48 గంటల్లో పబ్లిక్ స్థలాల్లో , 72 గంటల్లో ప్రైవేట్ స్థలాల్లో ఫ్లెక్సీలు తొలగించాలని ఆదేశించారు. జనవరి, 28 న ఉదయం 10 గంటలకు అన్ని రిటర్నింగ్ కార్యాలయాల్లో ఎన్నికల నోటిఫికేషన్ ఫారం – 1 విడుదల చేసి 10.30 నుండి నామినేష్ల స్వీకరణ ప్రారంభించాలని ఆదేశించారు. నామినేషన్ సెంటర్లలో నిబంధుల ప్రకారం అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఏ ఒక్క కొత్త అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి వీలు లేదని, ఎన్నికల ప్రవర్తన నియమావళినీ కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు డిపిఓ రఘునాథ్ రెడ్డి మిగతా మున్సిపాలిటీల కమిషనర్లు సిపిఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇష్టంతో చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



**నడిగూడెం, అక్షిత న్యూస్:** విద్యార్థులు తమ ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఇష్టంతో చదవాలని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ అధ్యక్షతన సర్పంచ్ ఉప సర్పంచ్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారికి మొక్కలను బహుకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపతానికి, విద్యార్థుల నమోదుకు కృషి చేస్తానని తెలిపారు.పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేయబడిన హౌస్ కెప్టెన్స్ కు, పాఠశాల లీడర్స్ కు బ్లేజర్,షాచేలు,షూలను సర్పంచ్,ఉప సర్పంచ్, ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి,చైతన్య,అరుణ జ్యోతి,హరిత,తిరుమల, సునీత,సరిత,కల్పన, యశోదర విద్యార్థులు పాల్గొన్నారు.

# నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్

**ఎస్పీ నితిక పంత్**

**జిల్లా కేంద్రంలో నామినేషన్ సెంటర్ ను పరిశీలించిన ఎస్పీ**





**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఎస్పీ నితిక పంత్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉన్నట్లు, ఏ అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. కేంద్రాల వద్ద ఉన్న పోలీసులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా 100 మీటర్ల పరిధి నియమాలను పాటించాలని, అనుమతి లేకుండా ఎవరిని అనుమతించరాదని సూచించారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని స్పష్టంగా తెలిపారు. ఎస్పీ వెంట సీఐ బాలాజీ వరప్రసాద్, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ ఉన్నారు.

# బొల్లం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ మహిళా నాయకురాలు

**బొల్లం వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి.**

**తక్షణమే బె శరత్ గా క్షమాపణ చెప్పాలి.**

**మున్సిపల్ మాజీ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ, కాంగ్రెస్ నాయకురాలు**

**దేవరపల్లి మల్లేశ్వరి నాగిరెడ్డి**



**కోదాడ అక్షిత ప్రతినిధి** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బే షరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మహిళలు డిమాండ్ చేశార మంగళవారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా కోదాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ కోదాడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమవెంకటరత్నంబాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు దేవరపల్లి మల్లేశ్వరినాగిరెడ్డి మాట్లాడారు రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ, వ్యక్తిగత దూషణలకు పాల్పడడం అహంకా రానికి నిదర్శనమన్నారు. బొల్లం మల్లయ్య యాదవ్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థాయి ఎక్కడ బొల్లం స్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులపై ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదు అని ధ్వజమెత్తారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా 600 ఓట్ల మెజార్టీతో గెలిచారు అన్నది మర్చిపోవద్దన్నారు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పద్మావతి రెడ్డిచేతిలో 58 వేల ఓట్లతో ఓడిపోయిన సంఘటన గుర్తు చేసుకోవాలని అన్నారు తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నువ్వు చేసిన అన్యాయాలు,అక్రమాలపై నిలదీస్తామన్నారు మా అభిమాన నాయకులపై తప్పుడు కుతలు కుస్తే ప్రజలే బుద్ధి చెబుతారని ఘాటుగా హెచ్చరించారు మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాతంగి శైలజ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి బి పద్మ ,గోపి రెడ్డి స్వాతి ,గుండు అనురాధ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కొల్లు లక్ష్మీ ప్రసన్న కోటిరెడ్డి, తిప్పిరిశెట్టి సుశీల రాజు, కర్రీ శివా సుబ్బారావు ,నాగిరెడ్డి జయమ్మ నిమ్మాజీ దేవమణి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి ఓటేసి ప్రగతికి చోటివ్వండి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వర్ధన్ రెడ్డి**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం షాద్నగర్ పట్టణంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ షాద్నగర్ మున్సిపల్ గా మారిన తర్వాత రెండు సార్లు పాలకవర్గం ఏర్పడిందని అయితే అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు రెండుసార్లు మున్సిపల్ పీఠాన్ని అధిష్టించిన పార్టీలు షాద్నగర్ అభివృద్ధికి చేసింది మాత్రం శూన్యమని అభివర్ణించారు. పట్టణ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే పాలకులు చేసింది మాత్రం ఏమీ లేదని అన్నారు. ప్రజల నుండి పన్నుల రూపేనా కోట్ల రూపాయలు వసూలు చేస్తూ తామేదో ఒరగబెడుతున్నామని చెబుతూ ఉండడం శోచనీయమని ధ్వజమెత్తారు. మున్సిపాలిటీలోని వార్డులలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు బిజెపి సమగ్రంగా ప్రయత్నిస్తుందని అందుకు ప్రజలు తమ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందే బాబయ్య మాట్లాడుతూ షాద్నగర్ మున్సిపాలిటీలో బిజెపిని గెలిపించడం ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు రేపల్లె అశోక్ గౌడ్, హరి భూషణ్ పటేల్, వంశీకృష్ణ, కాసోజు శివ, మఠం ఋషి, మురళి, నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అన్నదానం పుణ్యకార్యం

**మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు**




**కోదాడ అక్షిత ప్రతినిధి** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప పుణ్యకార్యమని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం అశోక్ నగర్‌లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలోఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బరపటి కోటేశ్వరరావు లండన్ లో ఉంటున్న తన మనవడు అజయ్ వర్మ, ఇందు ల కుమారుడు దేవ్ నినాస్ మొదటి పుట్టినరోజును పురస్కరించుకుని అనాథ పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎర్నేని బాబు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నా స్వగ్రామంలోని అనాథలను గుర్తుంచుకుని సేవ చేయడం అభినందనీయమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీపిరిశెట్టి సుశీల, రాజు,తెప్పని శ్రీనివాస్, పత్తిపాక జనార్ధన్, బుడిగం కిరణ్ కుమార్,గుండేపంగు రమేష్,గంధం పాండు, నెమ్మది ప్రకాష్ బాబు,సురేష్, ఏక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు చేయూత

**ఎలక్ట్రికల్ ట్రై వీల్ బైకులు, వీల్ చైర్స్, హెల్మెట్లు పంపిణి**

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**









**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం తెలంగాణ దివ్యాంగుల సహకార సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్స్, ఎలక్ట్రికల్ మోటార్ ట్రై వీల్ బైక్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు హెల్మెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర సాంఘిక, దివ్యాంగుల, వయోవృద్ధుల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు చేయూత అందించేందుకు నిర్వహిస్తున్న ఈ వినూత్న కార్యక్రమానికి హాజరైన మిర్యాలగూడ నియోజకవర్గ దివ్యాంగ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గడిచిన రెండున్నర సంవత్సరాలలో ప్రజా పాలనలో రాష్టంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల ఆశీర్వాదాలు అందుకుంటున్నామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు అందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అన్నలా వారి ముందు ఉంటానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహబూబ్అలీ, గాయం ఉపేందర్ రెడ్డి, శాగా జలంధర్రెడ్డి, పి.వెంకటేష్ గౌడ్, ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, దామరచర్ల ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, సూపర్ వైజర్లు పద్మ, నజీమాబేగం, బి.రాధిక, వికలాంగుల సంఘం నాయకులు ఉమామహేశ్వరరెడ్డి , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ లాకప్ డెత్ పై సమగ్ర జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరగాలి

**కర్ల రాజేష్ కు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు**

**విలేకరుల సమావేశంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ అక్షిత ప్రతినిధి** కర్ల రాజేష్ కు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం ఆగదని దళిత యువకుడు కర్ల రాజేష్ హత్యకు కారణమైన ఉత్తమ్ దంపతులపై ఎస్సీ?ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు నమోదు చేయాలని, అలాగే ఈ ప్రాంతం నుంచి మంత్రిగా ఉంటూ ఈ కేసును తొక్కిపట్టి నిజానిజాలు బయటకు రాకుండా వ్యవహరిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. కోదాడ పట్టణంలోని తన స్వగృహంలో నేడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక లక్ష రూపాయల సీఎంఆర్ఎఫ్ కేసులో తనను ఇరికించాలనే ఉద్దేశంతో అమాయకుడైన దళిత యువకుడిని చిత్రహింసలకు గురిచేసి అతని మరణానికి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డితో పాటు ఉత్తమ్ దంపతులే కారణమయ్యారని ఆరోపించారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉంటూ సొంత నియోజకవర్గాల్లో నీరు లేక భూగర్భ జలాలు ఎండిపోతున్నా, సాగునీరు లేక భూములు బీడుగా మారి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా పట్టించుకోని పరిస్థితి నెలకొందని వివరించారు.గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పోలీసులు ఎస్కార్ట్ సౌకర్యం కల్పిస్తే, అప్పట్లో తనను అవమానించడమే కాకుండా తన కులాన్ని తీవ్రంగా దూషించారని గుర్తు చేశారు. అలాంటి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు విలాసాల కోసం, కాలక్షేపం కోసం హెలికాప్టర్‌ను షేర్ ఆటోలా ఎలా వాడుకుంటున్నారని విమర్శించారు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్టు తెలిపారు. ఉత్తమ్ కు వ్యవస్థలను మ్యానేజ్ చేయడం వెన్నతో పెట్టిన విద్య అన్నారు ఇవన్నీ ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక దిష్టిబొమ్మలు తగలబెట్టించడం, అనుచిత వ్యాఖ్యలు చేయించడం ఉత్తమ్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. రాజుకు?రాజుకు మధ్య యుద్ధం జరిగితే సమాధి అయ్యేది సైనికులే గానీ రాజులు కాదన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు. కోదాడలో తనకు, ఉత్తమ్ కుమార్ రెడ్డికి మధ్య మాత్రమే సిద్ధాంతపరమైన యుద్ధం జరుగుతోందని, వాటికే సమాధానాలు చెప్పాలని తాను కోరుతున్నట్టు తెలిపారు.తనకు కుల బలం, చదువు, అంగ బలం, ఆర్థిక బలం అన్ని ఉన్నాయని .. ఉత్తమ్ కుమార్ రెడ్డి కంటే తాను ఏ విషయంలో తక్కువ కాదని ఇది ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుంచుకొని తెరచాటు రాజకీయాలు కాకుండా నికార్సైన రాజకీయాలు చేయాలని సూచించారు. బొల్లం మల్లయ్య యాదవ్ అనే వ్యక్తి కొత్తగా రాజకీయాల్లోకి రాలేదని, విద్యార్థి ఉద్యమాల నుంచి వచ్చినవాడినని, తనకు గ్రామ గ్రామాన మల్లన్న సైన్యం ఉందని, దేనికీ భయపడే వ్యక్తిని కాదని, ఇలాంటి పరిస్థితులు చాలా చూశానని తెలిపారు. ఇక ముందు కూడా ఇలాంటి పరిస్థితులు ఎదురైతే తీవ్రంగా ఉంటాయని కార్యకర్తలను హెచ్చరించారు.